# VISAKHAPATNAM PORT AUTHORITY

An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

## సరకు రవాణాలో విశాఖపోర్టు రికార్డు

**విశాఖపట్నం,ప్రభన్యూస్:** 2023-24 ఆర్థిక సంవత్సరంలో విశాఖ పోర్టు అథారిటీ కేవలం 228 రోజుల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును రవాణా చేసి నూతన రికార్డును నెలకొల్పింది.గత ఏడాది ఆర్థిక సంవత్సరంలో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును హ్యాండిల్ చేసేందుకు 251 రోడులు సమయం పట్టిందని పోర్టు అధికారులు పేర్కొంటున్నారు. విశాఖపోర్టులోని నిబద్ధతతో కూడిన సిబ్బంది, పిపిపి ఆపరేటర్ల, వ్యాపార భాగస్వాముల సహకారంతో ఈ ఘనతను సాధించగలిగిందని విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన అధికారికంగా విడుదల చేశారు. ఇదే విధంగా అంకిత భావంతో పనిచేసి మంత్రిత్వశాఖ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 83 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును హ్యాండలింగ్ రికార్డును చేరుకోవాలని సూచించారు. పోర్టు చరిత్రలో ఈ రికార్డు ఓ మైలురాయిగా నిలుస్తుందని. ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన పోర్టు అధికారులు,పోర్టు అథారిటి కార్యదర్శి టి.వేణుగోపాల్, ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖర్, పలువురు సిబ్బందిని చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.ఉద్యోగులందరి సహకారంతో పోర్టు అభివృద్ధి మరింత సాధించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## 50 మిలియన్ టన్నుల కార్గో సాధించిన పోర్టు

విశాఖపట్నం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు 2023-23 ఆర్థిక సంవత్సరంలో కేవలం 228 రోజుల్లో 50 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసింది. గత ఏడాది ఇదే 50 మిలియన్ టన్నుల సరకు రవాణాకు 251 రోజుల సమయం పట్టింది. పోర్టులో నిబద్ధతతో కూడిన ఆపరేటర్లు, వ్యాపార భాగస్వాములతో ఈ ఘనత సాధించినట్టు పోర్టు సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్, సిబ్బందిని చైర్మన్ అంగముత్తు అభినందించారు.

## పోర్టు మరో మైలురాయి

- 228 రోజుల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు హ్యాండ్లింగ్
- పోర్టు ఏర్పడిన 90 ఏళ్లలో ఇదే అతిపెద్ద నిర్వహణ
- ఈ ఏడాది 83 మిలియన్ ఎంటీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా పరుగులు
- బెర్తుల ఆధునికీకరణతో అత్యుత్తమ ఫలితాలు



సాక్షి, విశాఖపట్నం : ఈస్ట్ కోస్ట్ గేట్‌వే ఆఫ్ ఇండియాగా నౌకాయానంలో అంతర్జాతీయంగా ఎదుగుతున్న విశాఖపట్నం పోర్టు అథారిటీ.. సరకు రవాణాలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. పోర్టు చరిత్రలోనే అతి పెద్ద మైలు రాయిని అధిగమిస్తూ.. సరకు రవాణాలో ఏటికేడూ వృద్ధిలో దూసుకుపోతోంది. కేవలం 228 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు హ్యాండ్లింగ్ చేస్తూ అతి తక్కువ రోజుల్లోనే ఈ ఘనత సాధించింది. బెర్తుల ఆధునికీకరణతో ఈ ఏడాది నిర్దేశించుకున్న 83 మిలియన్ మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా పరుగులు పెడుతోంది.

వచ్చే రెండేళ్లలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు మౌలిక వసతుల కల్పన, జెట్టీల విస్తరణ ఇతర అభివృద్ధి పనులతో విశాఖపట్నం పోర్టు అథారిటీ ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు నమోదు చేసుకుంటోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ కేవలం 228 రోజుల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును రవాణా చేసి నూతన రికార్డును నెలకొల్పింది. గతంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును హ్యాండిల్ చేసేందుకు 251 రోజుల సమయం పట్టింది. ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ నేతృత్వంలో ఈ ఘనతని అందుకుంది. పోర్టు ఏర్పడిన 90 ఏళ్లలో ఇదే అతి తక్కువ రోజుల్లో చేరుకున్న ఘనత కావడం విశేషం.

**బెర్తుల ఆధునికీకరణతో...**

విశాఖపట్నం పోర్టు పరిధిలో యాంత్రీకరణ పనులను పీపీపీ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. ఈక్యూ 7, డబ్ల్యూ క్యూ 7, 8, డబ్ల్యూక్యూ 6 మూడు బెర్తలను యాంత్రీకరించే పనిని విశాఖపట్నం పోర్టు చేపట్టింది. ఇందుకోసం పోర్టు రూ.655 కోట్లు కేటాయించింది. ఇలా ఎప్పటికప్పుడు యాంత్రీకరణ, ఆధునికీకరణ పనుల్ని నిర్వహిస్తూ రికార్డులను నమోదు చేయడంలో పోర్టు తనదైన మార్కుని చూపిస్తోంది.

### లక్ష్యం దిశగా అడుగులు



వీపీఏలో నిబద్ధతతో కూడిన సిబ్బంది, పిపిపి ఆపరేటర్లు, వ్యాపార భాగస్వాముల సహకారంతో వివిధ విభాగాల సరకు హ్యాండ్లింగ్‌లో రికార్డులను అధిగమిస్తున్నాం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 83 మిలియన్ మెట్రిక్ టన్నుల హ్యాండ్లింగ్ రికార్డును చేరుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. బెర్తుల ఆధునికీకరణ పనులను వేగవంతం చేస్తున్నాం. కొద్ది నెలల్లో ఆధునిక పోర్టుగా రూపుదిద్దుకోనుంది.

– డా.అంగముత్తు, వీపీఏ చైర్మన్

# Vizag port sets new record in cargo handling

**Visakhapatnam:** Visakhapatnam Port Authority set a record in cargo handling with a volume of 50 million metric tonnes in just 228 days in the financial year 2023-24. It surpassed the previous record handling of 50 MMT in 251 days performed in the financial year 2022-23. TNN

# Vizag port handled record 50 MMT cargo in 228 days

**The Hindu Bureau**
VISAKHAPATNAM

The Visakhapatnam Port Authority (VPA) has registered a record cargo handling volume of 50 Million Metric Tonnes (MMT) in 228 days in the 2023-24 financial year, surpassing its previous record handling of 50 MMT in 251 days in 2022-23 fiscal year.

VPA Chairman M. Angamuthu urged the post officials and employees to maintain the same pace to achieve the target of 83 MMTPA fixed for 2023-24 fiscal year.

The above record has set a milestone in the journey of the VPA, said Mr. Angamuthu.

# VPA sets record in cargo handling

Visakhapatnam: Visakhapatnam Port Authority has set record in cargo handling volume of 50 million metric tonnes in just 228 days in the current financial year, surpassing its previous record handling of 50 MMT in 251 days in 2022-23.

# VPA REGISTERS RECORD CARGO HANDLING VOLUME

- Handles highest cargo volume of 50 MMT in just 228 days
- Record surpasses its previous record handling of 50 MMT in 251 days last FY
- Chairperson attributed the achievement to teamwork

RANI DEVALLA
VISAKHAPATNAM

VISAKHAPATNAM Port Authority (VPA) registered its record cargo handling volume of 50 million metric tonnes (MMT) in just 228 days in the financial year 2023-24.

The record duly surpassed its previous record handling of 50 MMT in 251 days achieved in the 2022-23 financial year.

Attributing the achievement to dedicated efforts of the team, PPP operators and stakeholders, chairperson of VPA M Angamuthu appreciated traffic manager B Ratna Sekhar Rao and his team for their remarkable work. The chairperson advised the VPA officers, employees, staff and the PPP operators, stakeholders to maintain the same pace to reach the target of 83 MMTPA for the year 2023-24 as fixed by the Ministry of Ports, Shipping and Waterways.



Visakhapatnam Port Authority registered its record cargo handling volume of 50 million metric tonnes in Visakhapatnam

The above record has set a milestone in the VPA's journey and its management expressed contentment over consistent support being received for achieving the milestone.

Further, the VPA chairperson stressed on the need to maintain consistency in breaking the barriers and making the port get into the top place in achieving several records.